నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 3 | సంచిక: 211 | శనివారం,23 నవంబర్,2024 | పేజీలు - 4 | వెల : 3/-







# అదానీతో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలి..
# రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ డిమాండ్




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.అదానీ బండారం మళ్లీ అంతర్జాతీయంగా బయటపడింది. అమెరికా నుంచి ఆఫ్రికా సహా దేశంలో ఆయన వ్యవహారంపై ప్రకంపనలు మొదలయ్యాయి. అదానీపై కేసు పెట్టాలని, జేపీసీ వేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ ప్రధాని మోడీ పట్టించుకోలేదు. అదానీ కంపెనీలకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు రెండుసార్లు బయటపడింది. అమెరికాలో ఓ కోర్టు అదానీ సంస్థ లంచాలు ఇచ్చినట్లు తీర్పు చెప్పింది. గతంలో హిండెన్ బర్గ్ అనే సంస్థ కూడా అవకతవకలు జరిగినట్లు చెప్పింది. అదానీ అంశం కారణంగా భారతదేశ ప్రతిష్ట అంతర్జాతీయంగా మసకబారింది. అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి చాలా మంది మధ్యతరగతి మదుపర్లు నష్టపోయారని కేటీఆర్ తెలిపారు.అదానీ ఎన్నిసార్లు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ప్రయత్నించినా మేము ఆయనను రానివ్వలేదు. అదానీ మమ్మల్ని కలిసి వ్యాపారం చేస్తామని అడిగాడు. కానీ మేము ఆయనకు మర్యాదపూర్వకంగా చాయ్ తాగించి పంపించేశాం. అదానీతో ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేదు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించింది. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే ఎర్రతివాచీలు కాంగ్రెస్ పరిచింది. కాంగ్రెస్‌కు మాకు ఉన్న తేడా అదే. అదానీ విషయంలో బడే భాయ్ ఆదేశించగానే%ో%చోటే భాయ్ అదానీకి రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికాడని కేటీఆర్ పేర్కొన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అదానీ సంస్థలతో రూ.12,400 కోట్లు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ఘనంగా చెప్పారు. 5000 కోట్లు గ్రీన్ ఎనర్జీ, 5000 కోట్లు డేటా సెంటర్, సిమెంట్ పరిశ్రమ పెట్టుబడులు ఇలా మొత్తం రూ.12,400 కోట్ల పెట్టుబడులు చేసుకున్నామని చెప్పారు. తెలంగాణ డిస్కంలను అదానీకి అప్పగించేందుకు ఓల్డ్ సిటీ బిల్లుల వసూళ్ల డ్రామా మొదలుపెట్టారు. అదానీకి డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు కుట్ర చేశారు. యాదాద్రిలోని రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ వద్దని ప్రజలు వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పట్టించుకోలేదు. ఏ మూసీ శుద్ధి అంటున్నారో అదే మూసీ సిమెంట్ ఫ్యాక్టరీ కారణంగా మురికి మాయం అవుతుందని చెప్పినా పట్టించుకోలేదు. ప్రజాభిప్రాయ సేకరణ చేసినట్లుగా మమ అనిపించి అదానీకి సహకరించే పని చేశారు. పైన బడే భాయ్ ఆదేశించటంతో%ో%కింద చోటా భాయ్ ఆచరించాడని కేటీఆర్ ధ్వజమెత్తారు.దీంతో అదానీ గుండె ఉప్పొంగిపోయి స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల విరాళం ఇచ్చాడు. ఇవన్నీ వ్యవహారాలు కూడా కుట్ర అని మేము భావిస్తున్నాం. రూ. 12,400 కోట్లతో తెలంగాణలో అదానీ సామ్రాజ్యాన్ని తీసుకొచ్చే పని చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఇంట్లో నాలుగు గంటల పాటు అదానీ సమావేశమయ్యారు. అదానీ వ్యాపార విస్తరణ తెలంగాణలో ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ హైకమాండ్‌కు తెలియదా? చిన్న కార్పొరేషన్ పదవికి కూడా కాంగ్రెస్‌లో హైకమాండ్ పర్మిషన్ కావాలి. మంత్రి వర్గ విస్తరణకు కూడా ఇప్పటివరకు హైకమాండ్ పర్మిషన్ ఇవ్వలేదు. అలాంటప్పుడు అదానీతో ఒప్పందాలకు కాంగ్రెస్ హైకమాండ్ పర్మిషన్ లేదని భావించాలా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

# 'ది సబర్మతి రిపోర్ట్' సినిమాకు ట్యాక్స్ మినహాయించాలి: బండి సంజయ్



కాంగ్రెస్ చరిత్రను కనుమరుగు చేస్తోందని, 'ది సబర్మతి రిపోర్ట్' సినిమాకు ట్యాక్స్ మినహాయింపు ఇవ్వాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ? చేశారు. శుక్రవారం(నవంబర్22) హైదరాబాద్ జీవీకేమాల్‌లో 'ది సబర్మతి రిపోర్ట్' మూవీని బండి సంజయ్ పలువురితో కలిసి వీక్షించారు.'కాంగ్రెస్ కుట్రలను బట్టబయలు చేసిన సినిమా ఇది. ఒక వర్గానికి కొమ్ము కాస్తూ కాంగ్రెస్ చరిత్రను కనుమరుగు చేస్తూనే ఉంది. క్రికెట్‌లో పాకిస్తాన్ గెలిస్తే ఇండియాలో సంబరాలు చేసుకునే వాళ్లను ఏమనాలి?ఇండియా గెలవొద్దని కోరుకునే వాళ్లను ఏమనాలి?ఇప్పటికీ మినీ పాకిస్తాన్,మినీ బంగ్లాదేశ్,మినీ ఆఫ్ఘనిస్తాన్ బస్తీలున్నాయి.సమాజంలో ఇకనైనా మార్పు రావాలి. సబర్మతి వంటి సినిమాలు మరెన్నో రావాలి. ప్రతి ఒక్కరూ ఈ సినిమాను చూడాలి. కాంగ్రెస్ కార్యకర్తలంతా ఈ సినిమా చూసి వాస్తవాలు తెలుసుకోవాలి'అని బండిసంజయ్ హితవు పలికారు.

## బీఆర్ఎస్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్



బీఆర్ఎస్‌పార్టీ, కేసీఆర్, కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి మరోసారి ఫైరయ్యారు. మేడిగడ్డ కూలినట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోయిందన్నారు. యాదగిరిగుట్టలో శుక్రవారం(నవంబర్22) మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,సీతక్కలతో కలిసి కోమటిరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ'ఆలేరు,భువనగిరి నియోజకవర్గాలకు తాగు నీరు ఇచ్చేందుకు కేసీఆర్‌కు చేతులు రాలేదు. కేసీఆర్ పాపాలు చేసిండు కాబట్టే యాదగిరి లక్ష్మీనరసింహస్వామి శపించి ఫాంహౌజ్‌కు పంపించాడు.కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు రేవంత్ సీఎం అయ్యేవాడు కాదని హరీష్‌రావు అంటున్నాడు. హరీష్‌రావుకి బుద్ధి ఉండే మాట్లాడుతున్నాడా? మతి భ్రమించి బీఆర్ఎస్ నేతలు ప్రజా ప్రభుత్వంపై మాట్లాడుతున్నారు'అని కోమటిరెడ్డి మండిపడ్డారు.

## ముగిసిన మోదీ విదేశీ పర్యటన..



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన ముగిసింది. నవంబర్ 16 నుంచి 21 వరకూ రెండు ఖండాల్లోని మూడు దేశాల్లో మోదీ పర్యటించిన విషయం తెలిసిందే. తాజాగా ఐదు రోజుల విదేశీ పర్యటను ముగించుకొని మోదీ స్వదేశానికి పయనమయ్యారు.ఇవాళ ఉదయం గయానా నుంచి భారత్‌కు బయల్దేరారు.మోదీ ముందుగా నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ఈనెల 16 %-% 17 తేదీల్లో నైజీరియాలో పర్యటించారు. 17 ఏళ్లలో భారత ప్రధాని నైజీరియాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సమీక్షించడంతోపాటు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. పర్యటనలో భాగంగా నైజీరియాలోని భారతీయుల్ని ఉద్దేశించి మోదీ ప్రసంగించారు.నైజీరియా పర్యటనను ముగించుకొని ప్రధాని బ్రెజిల్ పర్యటనకు వెళ్లారు. నవంబర్ 18, 19 తేదీల్లో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిస్ ఇనాసియో లులా డా సిల్వా ఆధ్వర్యంలో రియోడిజనీరో నగరంలో జరిగిన జీ-20 సదస్సులో పాల్గొన్నారు. ఈ సమ్మిట్‌లో పలువురు ప్రపంచ నేతలతో ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు.ఆ తర్వాత మోదీ గయానాకు వెళ్లారు. 56 ఏళ్ల తర్వాత (1968 తర్వాత) భారత ప్రధాని ఒకరు గయానాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో గయానా అధ్యక్షుడు మొహమ్మద్ అలీతో మోదీ చర్చలు జరిపారు. ఇతర సీనియర్ నాయకులతోనూ సమావేశం అయ్యారు. ఇక ఈ పర్యటనలో మోదీకి అరుదైన గౌరవం లభించింది. గయానా, డొమెనికా దేశాలు తమ అత్యున్నత పురస్కారాలతో ప్రధానిని సత్కరించాయి.

## చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు చేయనన్ని తప్పులు చేశాడు.. జగన్‌పై ఏపీ సీఎం చంద్రబాబు ధ్వజం



గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అవినీతి, విధ్వంసం జరిగిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా విజన్ డాక్యుమెంట్ 2047పై శుక్రవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీ బ్రాండ్‌ను జగన్ దెబ్బతీశారని అన్నారు. గతంలో వ్యవస్థలు విధ్వంసమయ్యాయని అన్నారు. అధికార యంత్రాంగం నిర్వీర్యమైందని చెప్పారు.చరిత్రలో ఏ నాయకుడు చేయనన్ని తప్పులు గత ముఖ్యమంత్రి జగన్ చేశారని చంద్రబాబు మండిపడ్డారు. అధికార యంత్రాంగం నిర్వీర్యమైందని.. అప్పులు పరాకాష్టకు చేరాయని తెలిపారు. వాస్తవాలను పక్కనబెట్టి వాళు నమ్మిన అవాస్తవాలను ప్రచారం చేశారని చంద్రబాబు అన్నారు. బరితెగించి తప్పులు చేసి, ఆ తప్పులను ఒప్పులుగా చిత్రీకరించారని మండిపడ్డారు. గతంలో విజన్ 2020 తీసుకొచ్చానని.. ఇప్పుడు స్వర్ణంధ్ర విజన్ 2047 తీసుకొస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఎవరు వచ్చినా ఈ విజన్ చెడిపోకుండా ఫౌండేషన్ వేస్తున్నామని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో అమరావతిని విధ్వంసం చేశారని చంద్రబాబు అన్నారు. భద్రత లేకుంటే రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రారని అన్నారు. లా అండ్ ఆర్డర్ సరిగ్గా లేకపోతే పెట్టుబడులు రావని పేర్కొన్నారు. రౌడీ రాజకీయాలు చేస్తామంటే పెట్టుబడిదారులు రాష్ట్రానికి రారని చెప్పారు. రాజకీయం ప్రజల కోసమే కానీ.. స్వార్థం కోసం కాదని హితవు పలికారు.

## అదానీ వ్యవహారంపై స్పందించిన అగ్రరాజ్యం అమెరికా



ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు నమోదు కావడం అటు రాజకీయ రంగంతోపాటు ఇటు వ్యాపార రంగంలోనూ తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. భారత్‌లో సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్.. వివిధ రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు 265 మిలియన్ డాలర్లు (రూ. 2,238 కోట్లు) లంచంగా ఇవ్వజూపినట్టు న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి. ఇదే విషయమై ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారానికి సంబంధించి గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు, అదానీ గ్రీన్ ఎనర్జీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సాగర్ అదానీతో పాటు మరో ఆరుగురిపై కేసులు నమోదవ్వడమే గాకుండా యూఎస్ కోర్టు అరెస్టు వారెంట్ కూడా జారీ చేసింది.ఈ వ్యవహారంపై తాజాగా అమెరికా స్పందించింది. ఈ సంక్షోభాన్ని ఇరు దేశాలు అధిగమించగలవని తాము విశ్వసిస్తున్నట్లు అధ్యక్ష భవనం శ్వేతసౌధం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ ఆరోపణలపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్, న్యాయశాఖనే సరైన సమాధానం ఇవ్వగలవని శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరీన్ జీన్ పియర్ తెలిపారు

# చెరువులో చేప పిల్లలను వదిలిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ పెద్ద చెరువులో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుక్రవారం చేప పిల్లలు వదిలిపెట్టారు. చేపల సబ్బులతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు లక్షల చాప పిల్లలను చెరువులో విడుదల చేసినట్లు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం కోసం వారి సంఘం కోసం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. మత్స్యకారులకు టీవీఎస్ బళ్లను ఇప్పిచ్చింది కూడా బి.ఆర్.ఎస్ ప్రభుత్వమని ఆయన తెలియజేశారు. చేప పిల్లల పెంపకం ద్వారా ఉపాధి లభిస్తుందని మత్స్యకారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల అధికారులు. పార్టీ నాయకులు మత్స్యకారుల సంఘం అధ్యక్షులు అందరూ పాల్గొన్నారు.

## 23 24 తేదీల్లో సంగారెడ్డిలో ప్రత్యేక హోదా శిబిరాలు



సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... నవంబర్ 22 సంగారెడ్డి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 23 24 తేదీల్లో ప్రత్యేక హోదా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ కేంద్రంలో బి ఎల్ ఓ లు అందుబాటులోనే ఉంటారని తెలిపారు. కొత్త ఓటర్ నమోదు కానీ అడ్రస్ మార్పు తదితర వాటికోసం దరఖాస్తులు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఓటర్ నమోదులో ఏ తప్పులు పడ్డ 23 24 తేదీల్లో సరిచేసుకోవాలని కలెక్టర్ ఆదేశాలతో అందరూ సమయత్వం కావాలని ఆమె తెలిపారు.

## 6 గ్యారంటీలపై కళాకారుల ప్రదర్శన



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లా కంది మండలం చేర్యాల, సిమ్నాపూర్ కళా జాతర ప్రదర్శన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి కళాకారులు తమ పాటల ద్వారా ప్రజలకు వివరించారు. డి ఎల్ పి ఓ అనిత మాట్లాడుతూ, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజల కోసం అమలు చేస్తుందని తెలిపారు. ఆరు గారంటీలు అంటే మహిళలకు బస్సు ఫ్రీగా. గ్యాస్ కనెక్షన్ బుడ్డి 500, కరెంటు బిల్లు 200 యూనిట్ల వరకు ఫ్రీగా, రైతులకు రుణమాఫీ, ఇక మునుముందు కాంగ్రెస్ ప్రభుత్వము చేసేటటువంటి పథకాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటాయని బిఎల్పి అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆంజనేయులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో చలిపులి వరికిస్తున్న చలి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లాలో ఉష్ణోగ్రతలు పూర్తిగా తగ్గిపోవడంతో 15% రావడంతో జిల్లాలో ప్రతి ఊర్లో చలి పెరిగిపోయింది. చలి పెరిగిపోవడంతో ప్రతి విలేజ్లో కూలీలు గాని వారి కోతలు పత్తి తీసుడు చాలా పనులు ఉండడంతో సెల్కి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అసలు చలికాలం ఫుల్లు రాక మొదలే ఇప్పుడే చలి ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంతో ప్రజలు చలికి తట్టుకోలేని పరిస్థితి ఉంది కాబట్టి రాను రాను ఇంకా ఎంత చలి ఉంటుందని ఆందోళన చదువుతున్నారు. ప్రతి ఊర్లో చలిమంటలు వేసుకొని పిల్లలు పెద్దలు అందరూ కాపుకుంటూ పనిచేసి వచ్చి కాలు చేతులు మోకాలు కడుక్కుని స్నానాలు చేసుకొని చలమంటలు వేసుకుంటున్నారు. ఉష్ణోగ్రతలు తగ్గడం మూలంగా చలి ఎక్కువ పెరిగిందని వాతావరణ శాఖ తెలిపింది.

# భారత వారసత్వ సంపద ప్రపంచంలో కెల్లా విశిష్టమైనది






సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి చరిత్ర విభాగము, యువ టూరిజం క్లబ్, ఎన్ఎస్ఎస్ విభాగాలు, రాజనీతి, అర్థశాస్త్ర, జీవశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రపంచ వారసత్వ వారోత్సవాలను పురస్కరించుకొని నంది కంది లోని శివాలయాన్ని క్షేత్ర పర్యటనలో భాగంగా సందర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసెస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ప్రపంచ దేశాలలోనే భారత దేశ వారసత్వ సంపద విశిష్టమైనదని, దానిని పరిరక్షించి భవిష్యత్తు తరాలకు అందించాలనే ఉద్దేశంతో యువతరంలో వారసత్వ సంపదపై అవగాహనను కల్పించుటకు కేంద్ర ప్రభుత్వము ప్రపంచ వారసత్వ వారోత్సవాలలో భాగంగా భారతదేశ వారసత్వ వారోత్సవాలను నిర్వహిస్తున్నదని తెలిపినారు. దేశ వారసత్వ సంపద సంబంధించి ఈ క్షేత్ర పర్యటన నిర్వహించడం జరిగిందని తెలిపినారు. ఇందులో భాగంగా 11వ శతాబ్దంలోని నంది కంది రామలింగేశ్వర ఆలయ ప్రాముఖ్యతను అక్కడి ఆలయ పూజారి విద్యార్థులకు వివరంగా వివరించడం జరిగిందని తెలిపినారు. నంది కంది శివాలయము అతి పురాతనమైనదని, అనేక విశిష్టలతో కూడినదని ఈ ఆలయములోని ప్రతి కట్టడము ఒక ప్రత్యేకతను సంతరించుకున్నదని విద్యార్థులకు తెలిపినారు. అదే విధంగా స్వచ్ఛతై సేవా కార్యక్రమములో భాగంగా ఆలయ ప్రాంగణము పరిసర ప్రాంతాలలో విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగిందని తెలిపినారు. ఇటువంటి క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థుల వైజ్ఞానిక సంపద పెరుగుతుందని, దీనిని భవిష్యత్తు తరాలకు అందించే అవకాశం ఏర్పడుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, చరిత్ర విభాగాధిపతి డాక్టర్ వాణి, యువ టూరిజం క్లబ్ కన్వీనర్ డాక్టర్ సదయ కుమార్, ఇతర విభాగాల అధిపతులు డాక్టర్ వాణి, డాక్టర్ అనురాధ ,డాక్టర్ జోష్న ,డాక్టర్ సుమతి ఇతర అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్లో మహిళా బిల్లును ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలి:




సదాశిపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ%శీ% మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఉస్తేల సృజన: ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని పార్లమెంట్ లో ఎలాంటి షరతులు లేకుండా 33% మహిళా బిల్లును తక్షణమే ఆమోదం తెలపాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన అన్నారు. శుక్రవారం సదాశివపేటలో మహిళా సమాఖ్య సంగారెడ్డి జిల్లా మూడవ జిల్లా మహాసభలను జిల్లా కార్యదర్శి ఆర్. లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేలా సృజన మాట్లాడుతూ రాష్ట్రంలో సమగ్ర సర్వేల పేరుతో మహిళలకు ప్రభుత్వం అన్యాయం చేస్తే ఊరుకునేది లేదన్నారు. జనగణన నియోజకవర్గాల పునర్విభజన అంశాలకు సంబంధం లేకుండా మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. మహిళలకు పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలని లైంగిక వేధింపుల చట్టాలను పకడ్బందీగా అమలు పరచాలని కోరారు. పెంచిన నిత్యవసర వస్తువుల ధరలతో మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిత్యావసరాల వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. మనువాద భావజాలం మహిళల మెడపై కత్తిలా వేలాడుతుందన్నారు. మహిళల స్వేచ్ఛ కోసం మహిళలంతా ఐక్యతతో ముందుకు సాగాలని 2023 రిజర్వేషన్ చట్టాన్ని సవరించి తక్షణ మహిళా రిజర్వేషన్ నామాలు తెచ్చేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు రుబీనా బేగం, సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, నాయకులు బుజ్జమ్మ ,వినోద యాదమ్మ, శంకరప్ప, రమేష్ ,సాదికలి, ముస్తఫా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదింటి ఆడ పిల్లలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఒక వరం లాంటిది

**-స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**






వాస్తవతెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు):కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం యాదింటి ఆడబిడ్డలకు వరం లాంటిదని స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు.శుక్రవారం శంకరంపేట ఆర్ మండలంలో కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన అనంతరం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా శంకరంపేట ఆర్ మండలంలో కోటి 60 లక్షల రూపాయలతో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకానికి సంబంధించి చెక్కులు పంపిణీ చేశామని, అలాగే సీఎంఆర్ఎఫ్ 6 లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు వివరించారు. మాటల్లో కాకుండా చేతల్లో అభివృద్ధి చేసే ప్రభుత్వం అని చెప్పారు . జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతుందని 470 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు చేసి రైతులకు ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాలో ఈరోజు జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ప్రమాదంలో మరణించిన వారికి సానుభూతి తెలియజేస్తూ మరణించిన వారికి పోస్టుమార్టం తొందరగా నిర్వహించి బాడీ త్వరగా అప్ప చెప్పే విధంగా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్సలు అందించి త్వరగా కోలుకునే విధంగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మన్నన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, శంకరంపేట రాజిరెడ్డి గంగా నరేందర్ రమేష్ గౌడ్ జీవన్ బిక్షపతి రాజశేఖర్ శ్రీనివాస్ పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి మండల విద్యాధికారి-ఎన్.శంకర్



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల ఆత్మకూర్ నందు విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వేడివేడి అన్నం,శుభ్రమైన కూరగాయలతో వండిన భోజనం మరియు వారానికి మూడుసార్లు విద్యార్థులకు గుడ్డును వడ్డించాలని,ఇదే విధంగా మండలంలో ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందించాలని మరియు భోజనం వడ్డించే సమయంలో ప్రతి రోజూ సంబంధింత ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పారదర్శకంగా నిర్వహించాలి



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు):శుక్రవారం సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ నిర్వహణపై సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్స్, మండల అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక ఆర్థిక రాజకీయ విద్య కుటుంబ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించామని, తుది దశకు చేరుకుందని డేటా ఎంట్రీ నిర్వహణలో సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ నిర్వహించడం జరిగిందని, చెప్పారు. డేటా ఎంట్రీ నిర్వహించేటప్పుడు కోడింగ్ విధానం పరిశీలించుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు 91.31% సర్వే పూర్తయిందని తెలిపారు. డేటా ఎంట్రీ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదించాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీ ఓస్ పటిష్ట ప్రణాళికల ద్వారా డేటా ఎంట్రీ నిర్వహణకు సహకరించాలన్నారు.ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ డేటా ఎంట్రీ నిర్వహణకు గాను 369 కంప్యూటర్ ఆపరేటర్లను నియమించుకొని త్వరితగతిన నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు.ఈ టెలికాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 75 ఏళ్ళ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి.......




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ((ఆంజనేయులు):75 ఏళ్ళ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని దళిత బహుజన ఫ్రంట్ విన్నవించినది. శుక్రవారం నాడు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ నగెష్ కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ లు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ నేతలు శంకర్,దయాసాగర్ లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చి 75 ఏళ్ళు అవుతున్నందున ఒక ఉత్సవం లాగ జరపాలన్నారు. కోట్లాది మంది అణగారిన వర్గాల ను బానిసత్వం, దొపిడి,పిడన,అవిద్య నుండి రాజ్యాంగం విముక్తి కల్పించిదన్నారు. భారత రాజ్యాంగం పై అవగహన పెంపొందించుకొవాలన్నారు.75 ఏళ్ళ సందర్భంగా లోకసభ,రాజ్య సభ ఉభయ సభల సంయుక్త సమావేశాలు జరుగుతున్నందున రాష్ట్ర అసెంబ్లీ,శాసన మండలి సభల సంయుక్త సమావేశం నిర్వహించి రాజ్యాంగ స్ఫూర్తి పై చర్చించాలన్నారు. రాజ్యాంగ పీఠిక ను ప్రతిజ్ఞ చేయాలన్నారు.

## ఈ ప్రాంతాలలో కరెంట్ కూ అంతరాయం..



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:మేడ్చల్ జిల్లా 23.11.2024 శనివారం. ఈ కింది ఫీడర్లో నిర్వహణ పనుల కారణంగా ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా .యాద్గారపల్లి సబ్ స్టేషన్ నుండి 11కేవీ యాద్గారపల్లి ఫీడర్ లలో ఉ ప్రాంతాలు: యాద్గారపల్లి గ్రామం, యాద్గారపల్లి ఎక్స్ రోడ్, కీసర రోడ్, పరిధిలో కరెంట్ కూ అంతరాయం ఏర్పడింది అని సంబంధిత అధికారులు ఎస్.మురళీ కృష్ణ తెలిపారు.

## మెదక్ పట్టణంలో సమగ్ర సర్వే డేటా ఎంట్రీ పరిశీలించిన ఆర్డీవో రమాదేవి



వాస్తవ తెలంగాణ న్యూస్ దక్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు):శుక్రవారం మెదక్ పట్టణంలో సిద్ధార్థ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను ఆర్డీవో రమాదేవి పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పుడు లేకుండా ఆన్లైన్ ఎంట్రీ నిర్వహించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజల వివరాలు గోప్యంగా ఉంచాలని అన్నారు.డేటా ఎంట్రీ నమోదులు తప్పులు జరుగుతే సహించేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆందోల్ అసెంబ్లీ స్థానాన్ని గిరిజనులకు కేటాయించాలి



వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ రిపోర్టర్ బి ఆర్ కె:జరగబోయే డిలిమిటేషన్ లో ఆందోల్ నియోజకవర్గ శాసనసభ స్థానాన్ని గిజనులకు కేటాయించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ అన్నారు.స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఉమ్మడి మెదక్ జిల్లాలో గిరిజలు ఎమ్మెల్యే కాలేకపోయారు రాజకీయ పార్టీలు అత్యధిక జనాభా, అత్యధిక ఓట్లు ఉన్న గిరిజనులకు అసెంబ్లీ కానీ ఎంపీ సీట్లు కేటాయించలేదు రాజకీయంగా ఇప్పటికీ గిరిజనులు ఎంతో నష్టపోయారని రిజర్వేషన్ స్థానాలలో తప్ప ఎక్కడ కూడా వారికి అవకాశం కల్పించలేదన్నారు.కేంద్ర ప్రభుత్వం చేసే డిలిమిటేషన్ లో అందోల్ అసెంబ్లీ స్థానంతో పాటు నారాయణఖేడ్ నర్సాపూర్ స్థానాలను గిరిజనులకు కేటాయించాలని జైపాల్ నాయక్ డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు మంది పార్టీల జెండాలు మోయడానికి సరిపోయామని జనరల్ స్థానాలలో కార్పొరేషన్ చైర్మన్ కాని జెడ్పిటిసి కానీ, మండల పార్టీ అధ్యక్షులు జిల్లా పార్టీ అధ్యక్షులు,ఇతర ఏ అవకాశాలు కల్పించలేదన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సుదర్శన్,గోపాల్ జాదవ్,విద్యార్థి సంఘం నాయకులు దినేష్ నాయక్, అకేష్,బత్తిని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాండు తదితరులు పాల్గొన్నారు.


## భార్యని వేదిస్తున్నాడని కొట్టి చంపేశాడు..

### 5 రోజుల్లో హత్య కేసు చేదించిన ఎస్సై సుభాష్ గౌడ్..అభినందించిన సీఐ రంగాకృష్ణ ...



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కాళ్ళకాల్ గ్రామ శివారులో పాత కక్షలతో మేస్త్రీ గా పనిచేస్తున్న ప్రమోద్ పాశ్వాన్ (43) ఈనెల 17 నా దారుణంగా హత్య చేయబడ్డాడు.హైదరాబాద్ కు చెందిన శ్రీరామ్ పాండరి అనే వ్యక్తి కళ్ళకల్ లో ఇల్లు నిర్మాణం కడుతున్నాడు ప్రమోద్ పాశ్వాన్ ఇతర కూలీలతో కలిసి ఇల్లు నిర్మిస్తున్నాడు బీహార్ కు చెందిన బిట్టు అనే వ్యక్తి భార్య పిల్లలతో కలిసి పాశ్వాన్ వద్ద పనిచేస్తున్నాడు కొన్ని రోజులుగా నిర్మాణం జరుగుతున్న ఇంట్లోనే ఉంటూ పనులు చేస్తున్నారు గతంలో బిట్టుకు పాశ్వాన్ కు గొడవ జరిగింది అది మనసులో పెట్టుకున్న బిట్టు ఈ నెల 17న ప్రమోద్ పాశ్వాన్ ను కర్రతో తల పగలగొట్టి దారుణంగా హత్యచేశాడు. మర్డర్ కేసు గా నమోదు చేసుకున్న పోలీసులు బిట్టు హత్య చేసినట్టుగా నిర్ధారించుకుని పరారీ లో ఉన్న బీట్టూ నీ పట్టుకుని విచారించగా విస్తుపోయే విషయాలు వెల్లడించడని సిఐ రంగాకృష్ణ తెలిపారు. ప్రమోద్ పాశ్వాన్ గత కొన్ని రోజులుగా బిట్టు భార్యతో క్లోజ్ గా ఉండడం. అసభ్యంగా ప్రవర్తించడం చుసిన బిట్టు కుమార్ తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నడని అనుమానంతో మద్యం తాగిన అనంతరం కర్రతో తలపై కొట్టి దారుణ%శీ%గా హత్య చేశాడు. అనంతరం అక్కడినుండి బీహార్ రాష్ట్రానికి పారిపోయిన బిట్టు కుమార్ ని ఐదు రోజుల్లో చాకచక్యంగా నిందితున్ని పట్టుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన పట్టుకొని డిమాండ్ కు తరలించిన ఎస్సై సుభాష్ గౌడ్ ని, ఐడి పార్టీ సిబ్బంది గోవర్ధన్, శ్రీనివాస్ రాథోడ్, కృష్ణ వారి సిబ్బంది సీఐ రంగాకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

## ఇరుకు గల్లి లో ట్రాన్స్ ఫార్మర్



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:అసలే ఇరుకు గల్లి అందులో ట్రాఫిక్ సమస్యలు ఆ దారిలో ఒక వాహనం వస్తే మరొక వాహనానికి దారి లేదు అలాంటి ఇరుకు గల్లీలో ఓ వ్యక్తి రాజకీయ అండదండలతో ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయడం ఓ సమస్యగా మారింది. అపాయం వస్తే అంబులెన్స్ వచ్చే అంత స్థలం లేదు. అలాంటి ఇరుకు గల్లీలో ప్రైవేట్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. దీనితో అటువైపుగా వచ్చే వాహన దారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య ఎక్కడో కాదండి దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ 23వ వార్డులోని గండిగూడెం పాతబస్తీలోని శివాలయం రోడ్డులో ఓ వ్యక్తి రాజకీయ అండదండలతో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రైవేటుగా ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేస్తున్నాడు. మున్సిపల్ నిధులతో వేసిన రోడ్డును తొలగిస్తూ వాహనదారుల రాకపోకలను నిలిపివేస్తూ తీవ్ర ఇబ్బందులను గురిచేస్తూ ఉన్నాడు. ఆ బస్తీలో నివసించే వ్యక్తి అనారోగ్యానికి గురైతే అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్ వచ్చే అంత రోడ్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో కాలనీవాసులు ఆ వ్యక్తిని పట్టుకొని తీసుకొని వెళ్లి అంబులెన్స్ లో ఎక్కించి పంపియాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు అటువైపు చూడక పోవడం విడ్డూరంగా ఉంది. విద్యుత్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

శంకర్పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్

## శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ చేత ( పివిఆర్)ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ:ముఖ్య అతిథిగా చైర్మన్ చంద్రారెడ్డి....



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలలో భాగంగా పోతంశెట్టి వెంకటేశ్వర రావు (పి వి ఆర్)అద్వర్యంలో నాగారం జిల్లా పరిషత్ హై స్కూలు విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ శ్రేయోభిలాషి వ్యవస్థాపకులు శ్రీ విష్ణు జగతి గొప్ప మనుసుతో స్థాపించినా సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ మన నాగరం లోని స్కూల్ ను ఎంపికచేసుకుని పోతంశెట్టి వెంకటేశ్వర రావు విద్యార్థులకూ స్పోర్ట్స్ కిట్లు ఇవ్వడం తో సంతోషం వ్యక్తం చేసారు. ముందుముందు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయలి అని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కర్ర వెంకటేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు,బీజేపీ మేడ్చల్ జిల్లా సెక్రటరీ శ్యామ్ సుందర్ శర్మ ,బీజేపీ నగరం మున్సిపల్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ ,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ , దీపక్ తివారి, రవీందర్ రెడ్డి ,నాగరాజు,కిషోర్ గౌడ్ సూర్యశేఖర్ రెడ్డి,జూపల్లి నరేష్,సతీష్ రెడ్డి,పెద్దిరెడ్డి,సురేందర్ రెడ్డి నరేష్,కిరన్ ,వేంకటా చారి,సురేందర్ గౌడ్,,మహిళా మోర్చా జ్యోతి పాండే,శైలజ,రమాదేవి,విజయ లక్ష్మి,కృష్ణవేణి కుమార్ యాధవ్,మహేష్ యాదవ్, మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మంచిర్యాల లో క్యాన్సర్ ఆసుపత్రికి అనుమతి



వాస్తవ తెలంగాణ న్యూస్ మంచిర్యాల జిల్లా:మంచిర్యాల లో క్యాన్సర్ చికిత్స ఆసుపత్రి మంజూరు అయినట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. శుక్రవారం తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. ఉత్తర తెలంగాణ లో మంజూరు అయిన నాలుగు ఆసుపత్రులలో ఒకటి మంచిర్యాల లో ఏర్పాటు కు పచ్చ జెండా ఊపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ లకు కృత్ఞతలు తెలిపారు.

